క్లుప్తంగా

బాధితులకు ఆర్థిక సాయం



తెనాలిఅర్బన్: 15వ వార్డులో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వేముల యల్ల మ్మకు, ఇదే వార్డులో ఇటీవల మృతి చెందిన గోనగాని నరసింహా కుటుంబ సభ్యులకు రూ.5వేలు పంతున ఆర్థిక సాయాన్ని సోమవారం వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబో యిన రాధిక చేతుల మీదుగా అందజేశారు. రామలింగేశ్వరపేటలో జరిగిన ఈ కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



తెనాలిటౌన్: స్థానిక గాంధీ చౌక్‌లోని ఎల్‌వైఆర్ కాంప్లెక్స్‌లో గల స్తుతి సువార్త ప్రార్థన మం దిరంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌ను రెవరెండ్ పల్లె శామ్యూల్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టౌన్ చర్చి పాస్టర్ వై.లెనిన్‌బాబు క్రిస్మస్ సందేశాన్ని అందజేశారు. పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చినట్లు తెలియజేశారు. పేదలకు దుస్తులు ఎం.లీలా పం పిణీ చేశారు. క్రిస్మస్ ట్రీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం.బాబురావు, పాస్టర్ సుధాకర్, పాస్టర్ రత్నరాజు, ఝాన్సీరాణి, సుష్మ రేచాల్, రోహి, సంఘస్థులు పాల్గొన్నారు.

నేటి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు

తెనాలిఅర్బన్: పట్టణ పరిధిలోని 16, 33 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వ వార్డు ముత్తెంశెట్టి పాలెం సచివాలయం వద్ద ఉదయం 11 గంట లకు, 33వ వార్డు బాలాజీరావుపేట సచివాల యాల వద్ద మధ్యాహ్నం 3గంటలకు సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాల బోర్డులను ఆవి ష్కరించనున్నట్లు తెలిపారు.

తైక్వాండోలో ఐదుగురికి బంగారు పతకాలు



తెనాలిఅర్బన్: 26వ నేషనల్ తైక్వాండో చాంపి యన్ షిప్ పోటీలలో కఠెవరం గ్రామానికి చెం దిన నివాస్ షిటో రియో అండ్ తైక్వాండో అకా డమి విద్యార్థులకు ఐదుగురు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకాన్ని సాధించినట్లు 34వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ పేరం సం జీవరెడ్డి తెలిపారు. సోమవారం తెనాలిలో వారిని అభినందించి సర్టిఫికెట్లు, పతకాలు అం దజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ కె.కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి



తెనాలిఅర్బన్: అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని అగ్రి గోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె.ఆగస్టీన్ డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో చినరావూరు వద్ద సోమవారం సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని, ఎన్నికల సమ యంలో సీఎం జగన్ ప్రకటించారని గుర్తు చేశారు. కొంత మందిని ప్రభుత్వం ఆదుకుం దని, మిగిలిన వారిని కూడా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు బషీర్, సీహెచ్.నరసింహా రావు, బొల్లిముంత కృష్ణ, గురుబ్రహ్మం, చం దు వెంకటేశ్వరరావు, సుధాకర్, శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, గోవిందు, యాదగిరి, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

పారదర్శకంగా పంట నష్టం అంచనా

తెనాలిరూరల్: మిచాంగ్ తుపాను వల్ల కలిగిన పంట నష్ట అంచనాను పారదర్శకంగా నమోదు చేయాలని తెనాలి ఏడీఏ ఉషారాణి సూచిం చారు. పంట నష్ట అంచానా వేయడంపై రైతు భరోసా కేంద్ర సిబ్బంది, పంచాయతీ కార్యద ర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులకు తెనాలి తహసీల్దారు కార్యాలయంలో సోమవారం అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పంట నష్టం నమో దులో ఎక్కడా పొరపాట్లు జరుగకుండా జాగ్రత్త వహించాలన్నారు. త్వరితగతిన నష్ట అంచనా పూర్తి కావాలన్నారు. తహసీల్దార్ కె. రవిబాబు, ఏవో ప్రేమ్‌సాగర్ పలు సూచనలు చేశారు.

రూ.8.40 కోట్లతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 40వ వార్డులో ప్రారంభమైన 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిఅర్బన్: గడప గడపకు మనప్రభుత్వం కార్య క్రమం ద్వారా ప్రభుత్వం విడుదల చేసిన రూ.8.40 కోట్లతో తెనాలి పట్టణంలోని 36 వార్డుల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు దాదాపు పూర్తి చేశామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని 40వ వార్డు ఐతానగర్ బాప్టిస్ట్ చర్చి నుంచి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అత్తోట నాగవేణి, వైఎ స్సార్ సీపీ నాయకులు అత్తోట శ్యామ్ దంపతుల ఆధ్వర్యంలో వార్డు నాయకులు అధిక సంఖ్యల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సం క్షేమాన్ని తెలియజేసి, వారి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పట్టణంలోని 36 వార్డుల్లో పూర్తి చేసి నట్లు చెప్పారు. సచివాలయాలకు ప్రభుత్వం కేటా యించిన రూ.8.40 కోట్లతో 84 సీసీ రోడ్లు, 72 సీసీ డ్రెయిన్లు, రెండు కమ్యూనిటీ హాళ్లు నిర్మించడం జరిగిందన్నారు. మిగిలిన పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. ఐతా నగర్ తన స్వంత ప్రాం తమని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యతగా చెప్పుకువచ్చారు. జనవరిలో రెండో విడత ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్లు ప్రకటిం చారు. త్వరలో ఫేజ్–2 లబ్ధిదారుల జాబితాను ప్రకటించి, ఇళ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. 40వ వార్డులో ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను నమోదు చేసుకోవడం జరుగుతుందని, గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డులో పూర్త యిన పది రోజుల్లో అభివృద్ధి పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అత్తోట నాగవేణి మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలందరూ అభినందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, వైఎ స్సార్‌సీపీ తెనాలి పట్టణ క్లస్టర్–2 అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, కౌన్సిలర్లు యాతాటి అనిల్, పేరం సంజీవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జి క్యూటివ్ సభ్యుడు కొమ్ము రాయల్, 40వ వార్డు నాయకులు వేజండ్ల శ్రీకాంత్, ఈపూరి నికో ప్రసాద్, అత్తోట అమృతరాజు, అత్తోట చంటి, కం దుల కల్యాణ్, మందపాటి రమేష్, మట్లపూడి సైమన్, తెనాలి ఆనంద్‌కుమార్, వేజండ్ల కనకం బరం, తెనాలి పూర్ణచంద్రరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, కమిషనర్ జశ్వంతరావు

తెనాలిఅర్బన్: ఉద్యోగులందరూ సమష్టిగా పని చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. తెనాలి పట్టణ పరిధిలోని వార్డు సచివాలయ ఉద్యో గుల ఆధ్వర్యంలో సోమవారం చినరావూరు పార్కులో కార్తిక వనసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వార్డు, గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిం దని చెప్పారు. ఉద్యోగులందరూ ప్రభుత్వానికి రుణపడి ఉండాలని చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ ఎం.జశ్వం తరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సం క్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో సచివాలయాల పాత్ర కీలకమన్నారు. అనంతరం డెమొక్రటిక్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ 2024 సంవత్సర క్యాలెండర్, గ్రామ స్వరాజ్యం మాస పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు కె.రవిబాబు, కౌన్సి లర్లు పేరం సంజీవరెడ్డి, మొగల్ అహ్మద్ బేగ్, సచి వాలయ ఉద్యోగ సంఘ నాయకులు ఎం.శేషు బాబు, పి.ఆషాదీప్, వీరేంద్ర, వంశీకిరణ్, రాజ్ కుమార్, ఎల్.ఏడుకొండలు, ఎ.నాగార్జున, సిహెచ్.ఆనంద్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో సీఎంగా జగన్‌కు పట్టం కట్టాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక
- 15, 32 వార్డుల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



లబ్ధిదారుల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ రాధిక

తెనాలిఅర్బన్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరం తరం కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమం త్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా గెలిపించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని 15వ వార్డు చిన రావూరు సచివాలయం వద్ద సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 15వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, పార్టీ తెనాలి పట్టణ క్లస్టర్–1 అధ్యక్షుడు మద్దాలి శేషా చలం మాట్లాడుతూ 15వ వార్డులో ఇప్పటి వరకు రూ.17.36 కోట్ల సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలి యజేసే బోర్డులను, జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అవసరం అనే బుక్‌లెట్‌ను చైర్‌పర్సన్ ఆవిష్కరిం చారు. సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, మేనేజర్ అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడిబోయిన రమేష్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. 32వ వార్డు ఇందిరానగర్ కాలనీలోని సచివా లయం వద్ద వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. చైర్‌ప ర్సన్ రాధిక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి మాట్లాడుతూ 33వ వార్డులో ఇప్పటి వరకు రూ.30.98 కోట్లతో సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేసే బోర్డులను, జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అవసరం అనే బుక్‌లెట్‌ను ఆమె ఆవిష్కరించారు. సమావేశంలో కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, వైఎస్సార్‌సీపీ తెనాలి పట్టణ క్లస్టర్–2 అధ్యక్షుడు షేక్ దుబా య్‌బాబు, నాయకులు మట్లపూడి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగికి కార్మిక సేవారత్న పురస్కారం



ప్రేమ్‌కుమార్‌కు పురస్కారం ప్రదానం



పురస్కారం అందుకున్న ఆళ్ల నాగేశ్వరరావు

తెనాలి: తెలంగాణ రాష్ట్రం వరంగల్‌కు చెందిన జాతీయ స్వచ్ఛంద సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆదివారం విజయవాడలో జాతీయ సాం స్కృతిక, సంగీత, సాహిత్య, నృత్య సమ్మేళనం –2023, తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రదానం నిర్వహించింది. బాలోత్సవ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో తెనాలి ఆర్టీసీ డిపో ఉద్యోగి ఈపూరి ప్రేమ్‌కుమార్‌కు కార్మిక సేవారత్న పురస్కారాన్ని ప్రదానం చేశారు. కోవిడ్ సేవలు, 28సార్లు రక్తదానం, అనాథ మృతదేహాలకు అం త్యక్రి యలు వంటి సేవలకు గుర్తింపుగా కార్మిక సేవారత్న అవార్డుతో సత్కరించారు. ప్రేమ్‌కుమా ర్‌ను ఆర్టీసీ కార్మికులు, పెదరావూరు గ్రామస్థులు అభినందించారు. పట్టణానికి చెందిన ఆర్టీసీ కండ క్టర్, ప్రముఖ కవి ఆళ్ల నాగేశ్వరరావును ఇదే వేది కపై తెలుగు వెలుగు జాతీయ పురస్కారం, సాహితీ బంధువు బిరుదుతో ఘనంగా సత్కరిం చారు. నిర్వాహక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలేటి రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగిశెట్టి రమేష్, ప్రముఖ పద్యకవి పం తుల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెద్దేటి యోహాను పాల్గొన్నారు.

కేఎల్‌లో 'సైంధవ్' టీం సందడి



విద్యార్థులతో కలసి డ్యాన్స్ చేస్తున్న వెంకటేష్

తాడేపల్లిరూరల్: విద్యార్థి దశ నుంచి జీవితంలో సర్దుకుపోవడం నేర్చుకోవాలని హీరో వెంకటేష్ అన్నారు. సోమవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో సోమవారం సైం ధవ్ చిత్రంలోని సరదా సరదాగా అనే పాటను విద్యార్థుల కేరింతల నడుమ విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సైంధవ్ చిత్రం తనకు 75వ చిత్రం అని, యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల మన్న నలు అందుకుంటుందని ఆశిస్తున్నానన్నారు. విద్యా ర్థి దశ నుంచి జీవితంలో సర్దుకుపోవడం నేర్చుకో వాలన్నారు. ప్రతి ఒక్కరిని గౌరవించడం తెలుసుకు న్నప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని విద్యార్థులకు సూచించారు. చిత్ర దర్శకుడు శైలేష్ కొలను మాట్లా డుతూ హీరో వెంకటేష్ నటించిన చిత్రం సైంధవ్ సంక్రాంతి కానుకగా జనవరి 13న తెలుగు, తమి ళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్నదని అన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలిపారు. చిత్ర నిర్మాత వెంకట్ బోయినపల్లి, వర్సిటీ వైస్ చాన్స లర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ.వైస్ చాన్స్‌లర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, సాక్ డైరెక్టర్ సాయి విజయ్ పాల్గొన్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

తెనాలిరూరల్: కట్నం వేధింపులపై కేసు నమోదైం ది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ చినరావూరుకు చెందిన వేజండ్ల కల్యాణి తన భర్త రామారావు అదనపు కట్నం కోసం మానసిక, శారీరక వేధింపులకు గురి చేస్తున్నాడని పోలీసు లను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు సోమవారం రాత్రి తెలిపారు.

ప్రయాణికులకు బహుమతులు పంపిణీ



తెనాలిఅర్బన్: ఆర్టీసీ బస్సుల్లో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్‌ల్లో ప్రయాణికులు వేసిన టిక్కెట్ల లాటరీని సోమవారం డిపో ఆవరణలో తీశారు. దానిలో పేర్లు వచ్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్ మాట్లాడుతూ కొల్లిపర, ఈపూరు, వల్లభాపురం, మోదుకూరు, వయా పెదగాదెలవర్రు మార్గాల్లో ప్రయాణీకులను ప్రోత్సాహించేందుకు బస్సుల్లో గిఫ్ట్ బాక్స్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ రూట్‌లో ప్రయాణించిన వారు తమ టికెట్ల వెనుక పేరు, అడ్రస్సు రాసి దానిలో వేయాల్సి ఉందని చెప్పారు. లాటరీ పద్ధతిలో తీసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలనే ఉద్దేశం తో దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్ర మంలో ఆర్టీసీ సీఐ ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ మృతి

గుంటూరు ఈస్ట్: రౌడీషీటర్ మృతి చెందిన ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనివాసరావుపేటలో నివసించే రౌడీషీ టర్ షేక్ చాంద్‌బాషా (45) కొన్ని సంవత్స రాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం నగరంపాలెం ఐసీఐసీఐ బ్యాంకు వద్ద మృతి చెంది పడి ఉన్నాడు. స్థానికులు పోలీ సులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి వారు చేరుకుని మృతదేహాన్ని జీజీహె చ్‌లోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

తెనాలిరూరల్: ఇంటి వద్దే ఉంటన్న యువతి అదృశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణం లోని గురవయ్య కాలనీకి చెందిన 20 ఏళ్ల శిరీష 8వ తరగతి వరకు చదివి, ఇంటి వద్దే ఉంటోం ది. ఆదివారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవ డంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్ర యించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నట్లు వన్‌టౌన్ పోలీసులు సోమవారం రాత్రి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మంగళగిరి: నగరంలోని నవులూరు, బాపూజీ నగర్, సీరుకొండ శిబిరం ప్రాతాలలో మంగళ వారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అం తరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డీఈఈ అక్కల సత్యనారాయణ సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. విద్యుత్ లైన్లు మార్పు నిమిత్తం విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరా యాన్ని వినియోగదారులు గమనించి సహకరిం చాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక పూజలు

కార్తికమాసం చివరి సోమవారం కిటకిటలాడిన శైవలయాలు



ఫిరంగిపురం: మండలంలోని గ్రామాల్లోని శివాలయాల్లో కార్తిక మాసం చివరి సోమవారం సందర్భం గా విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే పలు ఆలయాలవద్ద భక్తులు ఒత్తులు వెలిగించి పూజలు చేశారు. ఫిరంగిపురంలోని నగరేశ్వ రస్వామి ఆలయం, కాళహస్తీశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఆంజనే యశర్మ, రాజేంద్రశర్మలు విశేష పూజలు చేశారు. వేములూరిపాడులోని జలపా లేశ్వరస్వామికి నమకచమకాలతో అర్చకులు ఉమాపతిశాస్త్రి అభిషేకాలు నిర్వ హించారు. గరుడాచలపాలెంలోని ఉమామహేశ్వర ఆలయంలో అర్చకులు లక్ష్మీనారాయణశాస్త్రి విశేషపూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు స్వామి వార్లను దర్శించుకొని దీపాలు వెలిగించారు.

పారదర్శకంగా పంట నష్టం నమోదు చేయాలి

ఏడీఏ ఉషారాణి



పంట నష్టం నమోదును వివరిస్తున్న తెనాలి ఏడీఏ ఉషారాణి

కొల్లిపర: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో ఎకరానికి 33 శాతానికి కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిన రైతుల వివరాలను పంట నష్టం జాబితాలో నమోదు చేయాలని తెనాలి ఏడీఏ ఎస్.ఉషారాణి అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యా లయం సభ ప్రాంగణంలో రెవెన్యూ, వ్యవసాయాధి కారులు, ఆర్బీకే సిబ్బంది, వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులకు పంట నష్టం నమోదు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పంట నష్టం నమోదు పై రెవెన్యూ శాఖ, వ్యవసాయశాఖ, పంచాయతీ శాఖల నుంచి ప్రతి గ్రామంలో అధికా రులను ఒక కమిటీగా.. ఏర్పాటు చేసి పంట నష్టం నమోదు చేయటం జరుతుందన్నారు. పంట నష్టం నమోదు పక్రియ ఈ–క్రాప్ ఆధారంగా మాత్రమే నమోదు చేయటం జరుతుందన్నారు. తుపాను కన్న ముందు వరి కోత కోసిన రైతుల పేర్లు నమోదు చేయరాదని, అని అలా చేసినట్లు తమ దృష్టికి వస్తే ఆ కమిటీలో ఉన్న ప్రతి ఒక్క అధికారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవటం జరుతుందన్నారు. రైతుల ఆధార్, పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంకు బుక్, కౌలు రైతులు అయితే కౌలు రైతు కార్డు కూడా ఉం చుకొని పంట పొలం వద్దకు వచ్చిన అధికారులకు అందించి, నష్టం వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రంలో తహసీల్దారు జి.నాంచారయ్య, ఏవో కె.వెంకటరావు, ఏవో వి.చం ద్రమోహన్, ఆర్బీకే సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైఖానస సేవా సంఘం సేవలు అభినందనీయం



నవ వైఖానస రక్ష వాహిని వ్యవస్థాపకులను సత్కరిస్తున్న శ్రీకాంత్

తెనాలిటౌన్: తెనాలిలో వైఖానస సేవా సంఘం సభ్యుల సేవలు అభినందనీయమని రాష్ట్ర దేవ దాయ, ధర్మదాయ సలహాదారులు జ్వాలపురం శ్రీకాంత్ పేర్కొన్నారు. పెదరావూరు గ్రామ శివా రులోని మహా విద్యాపీఠం అభయహస్త సుబ్రమ ణ్యస్వామి క్షేత్ర ప్రాంగణంలో వైఖానస సేవా సం ఘ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన నిర్వహిం చారు. సంఘ అధ్యక్షుడు మేడూరి శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. వివాహ పరిచయ వేదిక, నవ వైఖానస రక్ష వాహిని ప్రారంభించడం శుభ పరిణామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మ ణుకు ప్రాధాన్యం ఇచ్చి, అనేక శాఖల్లో వారికి పద వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రక్ష వాహిని వ్యవస్థాపకులు రత్నాకరం రామమనో హర్, దివి యోగనంద చక్రవర్తులను సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా సత్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తొలుతగా రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, గోపూజ, కార్తీక, దామోదర పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి వి.మాధవకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘు, కోశాధికారి యోగనంద చక్రవర్తి, నారా యణ వేణుగోపాల్, పురుషోత్తమ్మ శర్మ, ఒంగోలు జిల్లా ప్రత్యేక అధికారిణి టి.ఉషారాణి, రేపల్లె, తెనాలి డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెం దిన బ్రాహ్మణ, వైఖానస ఆది సేవ కుటుంబాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులు, చిన్నారులకు టీకాలు



గర్భిణుల వివరాలను పరిశీలిస్తున్న డాక్టర్ సుబ్బారావు

తెనాలిటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ ఇంద్ర ధనస్సు పథకం ద్వారా గర్భిణులు, 0–5 సం వత్సరాల చిన్నారులకు టీకాలు వేస్తున్నట్లు కొలకలూరు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ సీహెచ్‌వీ సుబ్బారావు తెలిపారు. కొలకలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మిషన్ ఇంద్రధనస్సు పథకాన్ని ప్రారంభించారు. గర్భిణు లకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ సోమవారం నుం చి 16వ తేదీ వరకు పీహెచ్‌సీ పరిధిలోని సచివాల యాలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో గర్భిణులకు, చిన్నా రులకు టీకాలు వేయడం జరుగుతుందని తెలి పారు. రక్తహీనత కలిగిన వారికి పరీక్షలు చేసి, ఐరన్ సుక్రోజ్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలలో అన్నమయ్య సంకీర్తనల గానం



తిరుమల నాదనీరాజనంలో గానం చేస్తున్న తెనాలి బృందం

తెనాలి: పట్టణంలోని అన్నమాచార్య సంకీర్తన బృం దం ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనలు నేర్చు కున్న 54 మందికి ఉచితంగా తిరుమలయాత్ర చేయించారు. సంకీర్తన బృందం ఈ గాయకులను తెనాలి నుంచి తిరుమలకు తీసుకెళ్లి, సోమవారం ఉదయం అక్కడ నాదనీరాజనంలో సంకీర్తన గానం చేయించారు. మంగళవారం తిరుచానూరు పద్మావతి అమ్మవారి దర్శనం చేయించి, బుధ వారం తెనాలి చేరుకుంటామని సంస్థ కన్వీనర్ కొం డపి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ బృందంలో మాదాల రూపశ్రీ, అందె తన్మయి, దేవిలలిత, మౌల్యశ్రీ, భావన, తులసి, పూర్ణ, నరసింహ వంటి పదిమంది చిన్నారులు, లక్కరాజు కనకదుర్గ, శాం తి, మాధవి, అందె రాజేశ్వరి, భువనేశ్వరి, రామ లక్ష్మి తదితరులున్నారు. యాత్రలో అందె బాలచం ద్రమౌళి, సురాబత్తుల కేశరావు, తబలా ఆర్టిస్ట్ పెరవలి వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ యాత్ర కేవలం అన్నమయ్య సంకీర్తన ప్రచారం నిమిత్తమని శ్రీనివా సరావు తెలిపారు.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన



ఓటు వేసే విధానాన్ని తెలియజేస్తున్న సెక్టార్ ఆఫీసర్

తెనాలిటౌన్: గుడివాడ సచివాలయంలో సోమవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై ఓట ర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామాల్లో ఓట ర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని సెక్టార్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. బ్యాలెట్ బాక్స్‌లు, మిషన్లు గురించి తెలియ జేశారు. ఓటు వేసే విధానాన్ని చూపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీని వాసరావు, సర్పంచ్ యడ్లపాటి రాకేష్, కోపల్లె ఎంపీటీసీ సభ్యులు కారుమంచి కిషోర్‌బాబు, వీఆర్వో హైమావతి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉమా మహేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీసాలు ధ్వంసం



తాడికొండ: తాడికొండ ఠాణా పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం సీసాలను ధ్వంసం చేసి నట్లు సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు తాడికొండ ఠాణా పరిధిలో పట్టుబడిన 24 సీసాల మద్యంను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం అక్రమ రవాణా, ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి అమ్మడం నేరమని అలా పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మద్యం అమ్మ కాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్ఐ నాగార్జున పలువురు సిబ్బంది పాల్గొన్నారు.